మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి : 01 సంచిక :72 | సోమవారం , 10 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-




# రండి ఏకం కండి

- తెలంగాణే ఓ ఉదాహరణ..
- దక్షిణాది రాష్ట్రాలకు సీఎం రేవంత్ సంచలన పిలుపు

భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన పిలుపునిచ్చారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కేరళలోని తిరువనంతపురంలో.. ప్రముఖ మలయాళీ దినపత్రిక మాతృభూమి ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని, ప్రసంగించారు.

దశాబ్దాల పాటు కుటుంబ నియంత్రణ విధానాలు పాటించి, మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే స్థితిలో దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాంటిది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షిస్తున్నారా? అని ప్రశ్నించారు.


2లో

## కులగణన సర్వే నివేదిక
# ఓ చిత్తుకాగితం

- కాంగ్రెస్ ప్రభుత్వం రీసర్వే చేయాలి
- బీసీలకు జరిగే మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం: కేటీఆర్


హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన కులగణన సర్వే నివేదిక ఓ చిత్తుకాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు సాధన, ఇతర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెప్పొద్దని.. రీ సర్వే కు ఆదేశించాలని డిమాండ్ చేశారు.


2లో

# బీజేపీ సీఎం రాజీనామా


2లో

## ఆదివారం కూల్చివేతలు
# వద్దన్నా వినరా?


2లో

-హైడ్రాపై మండిపడ్డ హైకోర్టు..
-హౌస్‌మోషన్‌పై విచారణ
కోహెడలో కూల్చివేతలు ఆపేయాలని ఆదేశం

# బీఆర్ఎస్ హయాంలో
## కొండగట్టు ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్సీ కవిత


2లో

జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్ర అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో ప్రణాళిక రూపొందించి అమలుకు కృషి చేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రభుత్వం మారినందున అభివృద్ధి ఆగిపోకుండా గత ప్రణాళిక అమలు చేయాలని కోరారు.

# వేసవికి ముందే ఎండలు

- రాష్ట్రవ్యాప్తంగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు
- గరిష్ఠంగా 35 నుంచి 37 డిగ్రీలు నమోదు
- 2 రోజుల్లో 2-5 డిగ్రీలు పెరిగే అవకాశం


2లో

హైదరాబాద్: రాష్ట్రంలో వేసవి రాకముందే ఎండలు మండిపోతున్నాయి. ఫిబ్రవరి నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండ ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35 నుంచి 37 డిగ్రీల మధ్య నమోదైనట్టు వాతవారణశాఖ తెలిపింది. నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 37.7 డిగ్రీ సెల్సియస్,

# 14 ఏళ్ల కొడుకును కొట్టి చంపిన కన్నతండ్రి..
## ఇంత చిన్న కారణానికే.. ఎంత దారుణం..!



14 ఏళ్ల కొడుకుడు కన్నతండ్రే స్వయంగా కొట్టి చంపేశాడు. రక్తం పంచుకు పుట్టిన కొడుకును కన్నతండ్రే కొట్టి చంపేశాడంటే.. పెద్ద కారణమే ఉండి ఉంటుందనుకుంటే పొరపాటే. చిన్న కారణానికే ఇంత దారుణానికి పాల్పడ్డాడు ఆ మూర?పు తండ్రి. ఈ ఘటన.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఆరేగూడెంలో జరిగింది. గ్రామానికి చెందిన కట్టా సైదులు దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు సంతానం. తమ పిల్లలు తమలా కాకుండా ఉన్నత స్థాయిలో ఉండాలని భావించి.. కష్టపడుతూ స్థాయికి మించి ప్రైవేట్ స్కూళ్లలో మంచి చదువులు చదివిస్తున్నారు. పిల్లలు పక్కదారి పట్టకుండా క్రమశిక్షణగా పెంచుతున్నారు. ఇంతవరకు అంతా బాగానే ఉంది.

2లో


# కిలోమీటరుకు 372 కోట్లు!

రాయదుర్గం-కోకాపేట్ మార్గంలో మెట్రో నిర్మాణ అంచనా వ్యయం..

2లో

## నేటిమాట

పనికి పరిమితులు, కొలమానాలు లేవు. చెయ్యాలన్న చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే చాలు.



- రామోజీరావు

## చిలుకూరు అర్చకులు రంగరాజన్‌పై
# దాడి..

20 మందికి పైనే.. అందుకు నిరాకరించినందుకే..!


2లో

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎం రంగరాజన్ మీద దాడి జరిగింది. ఇక్ష్వాకు వంశస్థుల పేరుతో సుమారు 20 మంది వరకు రంగరాజన్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. రాజరాజ్య స్థాపన పేరుతో.. వీర రాఘవ రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంట్లోకి చొరబడి హంగామా సృష్టించారు.

## ఆటో ఎక్కిన యువతిపై డ్రైవర్
# అత్యాచారయత్నం


2లో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆటో ఎక్కిన యువతిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అఘాత్యానికి ఒడిగట్టే ప్రయత్నం చేశాడు. మరో వ్యక్తితో కలిసి దారుణానికి పాల్పడ్డాడు. వారి చెర నుంచి తప్పించుకున్న యువతి విషయాన్ని బంధువులకు చెప్పింది. దీంతో సినీఫక్కీలో నిందితుడిని వారు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. కొత్తగూడెం జిల్లా కరకగూడెం గ్రామానికి చెందిన ఓ యువతి కొత్తగూడెం రామా టాకీస్ ప్రాంతంలోని తమ బంధువల ఇంటికి వెళ్లేందుకు శనివారం కొత్తగూడెం బస్టాండ్‌కు వచ్చింది.

## తెలంగాణ రైతులకు
# శుభవార్త..

రైతుల ఖాతాల్లోకి డబ్బులు..!



తెలంగాణలో రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాలుగా అండగా నిలబడుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. జనవరి 26వ తేదీ నుంచే ఈ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ముందుగా 563 గ్రామాల్లోని రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయగా.. రెండో విడతగా ఎకరం సాగు భూమి ఉన్న రైతులకు పెట్టుబడి కోసం ఫిబ్రవరి 5వ తేదీన నిధులు విడుద చేసిన ప్రభుత్వం.. అన్నదాతల అకౌంట్లో డబ్బు జమ చేసింది.

2లో

# రండి ఏకం కండి

## అందుకు తెలంగాణే ఓ ఉదాహరణ..

## దక్షిణాది రాష్ట్రాలకు సీఎం రేవంత్ సంచలన పిలుపు

మొదటి పేజీ తరువాయి

ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నామని.. అందులో భాగాగనే హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వివరించారు.అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని తెలిపరు. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు. దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రేవంత్ పేర్కొన్నారు. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశామని వెల్లడించారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే అని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటామని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతామని రేవంత్ తెలిపారు.

సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహారణ అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని... తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? అని నిలదీశారు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తన గళాన్ని గట్టిగా వినిపించారు.


# కులగణన సర్వే నివేదిక ఓ చిత్తుకాగితం

మొదటి పేజీ తరువాయి

బీసీ డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు పార్టీపరంగా బీసీలకు 42న్న ఇస్తామనడం తగదన్నారు. కులగణన తప్పుల తడక అని, కాంగ్రెస్ దుర్మార్గ వైఖరిని బీసీ బిడ్డలు ఒప్పుకోవడం లేదన్నారు. కులగణన నివేదికపై బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తంచేస్తున్నా.. ప్రభుత్వం స్పందించడంలేదని మండిపడ్డారు. కులగణనలో ఐదున్నరశాతం జనాభాను తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చిత్రీకరించారని ఆరోపించారు. జనాభాను తగ్గించడంపై సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలన్నారు. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెసను వదిలిపెట్టేది లేదని.. బీసీలకు ఆపార్టీ చేస్తున్న మోసాన్ని వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకువెళ్తామని కేటీఆర్ చెప్పారు.




# ఆదివారం కూల్చివేతలు వద్దన్నా వినరా?



హైదరాబాద్ : 'వారాంతాల్లో ప్రత్యేకంగా ఆదివారం రోజు కూల్చివేతలు చేపట్టవద్దు అని చెప్పినా మీరు వినరా'? అని హైకోర్టు హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం కూల్చివేతలు చేపట్టాల్సినంత అత్యవసరం ఏమొచ్చింది? అంత తొందర ఎందుకు? అని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా తగిన అవకాశం ఇవ్వకుండా హైడ్రా కూల్చివేతలు చేపట్టడాన్ని తప్పుబట్టింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో కూల్చివేతలు నిలిపేయాలని ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. ఈనెల 7వ తేదీ (శుక్రవారం)న నోటీసు ఇచ్చి 9వ తేదీన (ఆదివారం) కూల్చివేతలు చేపడుతుండటాన్ని వ్యతిరేకిస్తూ ఎస్. బాలరెడ్డి హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. పట్టాదారు పాస్‌పుస్తకం, లింకు డాక్యుమెంట్లు, టైటిల్ పత్రాలు సమర్పించాలని నోటీసు ఇచ్చారని తెలిపారు. మధ్యలో శనివారం ఒక్క రోజే సమయం ఇచ్చి ఆదివారం కూల్చివేతలు చేపట్టారని చెప్పారు.

ఇది అన్యాయమని పేర్కొన్నారు. హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసే సమయానికే కూల్చివేతలు మొదలు పెట్టారని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. హైడ్రా తీరుపై మండిపడింది. గతంలోనే హైడ్రా కమిషనర్‌కు ప్రత్యక్షంగా కోర్టుకు హాజరైనప్పుడు వారాంతాలు, ఆదివారాల్లో కూల్చివేతలు వద్దని స్పష్టంగా చెప్పామని గుర్తు చేసింది. దీనిపై పలు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను ప్రస్తావించి వాటిని చదువుకోవాలని స్పష్టంగా చెప్పామని తెలిపింది. శుక్రవారం నోటీసు ఇచ్చి.. శనివారం వ్యక్తిగత విచారణకు పిలిచి, ఆదివారం కూల్చివేతలు చేపట్టాల్సినంత తొందర ఏమిటి ? అని ఆగ్రహం వ్యక్తంచేసింది. కఠిన చర్యలకు దిగేముందు తగిన అవకాశం ఇవ్వాలన్న కనీస మర్యాద పాటించరా అని పేర్కొంది. ఈ మేరకు కూల్చివేతలు ఆపాలని పేర్కొంటూ టైటిల్ పత్రాలు సమర్పించడానికి పిటిషనర్‌కు వారంపాటు గడువు ఇచ్చింది. నోటీసులు, విచారణ, కూల్చివేతలకు తగిన సమయం ఇవ్వకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ముఖ్యంగా సెలవుల్లో ఇలాంటి చర్యలకు పాల్పడరాదని అధికారులకు హెచ్చరించింది.

# తెలంగాణ రైతులకు శుభవార్త..

## రైతుల ఖాతాల్లోకి డబ్బులు..!

మొదటి పేజీ తరువాయి



అయితే.. ఈ క్రమంలోనే మరో శుభవార్త వినిపించింది ప్రభుత్వం.

ఇప్పపటివరకు కేవలం ఎకరం ఉన్న రైతులకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయగా.. ఇక రేపటి నుంచి రెండు ఎకరాలున్న అన్నదాతల అకౌంట్లలోకి రైతు భరోసా డబ్బులు జయ చేయనున్నట్టు తెలిపింది. గతంలో మాదిరిగానే.. ముందు ఎకరా ఉన్న రైతులకు ఆ తర్వాత రెండు, మూడు ఎకరాలు ఇలా విడతల వారిగా రైతు భరోసా సాయం అందించనుంది ప్రభుత్వం. ఈ మేరకు.. రేపటి నుంచి రెండు ఎకరాలున్న రైతులకు ఎకరాకు రూ.6 వేల సాయాన్ని అందించనున్నట్టు తెలుస్తోంది.

అయితే.. ఇప్పటివరకు మ్మొత్తం 17.03 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. తొలి విడతలో 563 గ్రామాల్లోనే నిధులు విడుదల చేయగా.. తాజాగా రెండో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా ఎకరం వరకు సాగులో ఉన్న భూముల ఎకరాకు రూ.6 వేల చొప్పున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1.55 లక్షల మందికి, సిద్దిపేట జిల్లాలో 1.20 లక్షలు , మెదక్ జిల్లాలో 1.15 లక్షలు , సంగారెడ్డి జిల్లాలో 1.15 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు పేర్కొన్నారు.

రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద జనవరి 27 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు మొత్తంగా 21,45,330 మందికి రూ.1,126 కోట్లు జమ చేసినట్లు రేవంత్ రెడ్డి సర్కార్ స్పష్టం చేసింది. ఫిబ్రవరి 05న ఒక్కరోజే ఎకరం వరకు సాగు చేస్తున్న 17.03 లక్షల రైతుల ఖాతాల్లో రూ.6 వేల చొప్పున నిధులు జమ చేసినట్టు అధికారులు తెలిపారు. కాగా పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ.. రైతు భరోసా అనేది ఆన్‌గోయింగ్ పథకం కాబట్టి ఈసీ కూడా ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని తెలుస్తోంది. దీంతో.. రైతులకు భరోసా సాయం అందటంతో ఎలాంటి అడ్డంకి ఉండదని భావిస్తున్నారు.

# చిలుకూరు అర్చకులు రంగరాజన్‌పై దాడి..

## 20 మందికి పైనే.. అందుకు నిరాకరించినందుకే..!

మొదటి పేజీ తరువాయి

నల్లరంగు దుస్తులు ధరించి ప్రైవేటు సైన్యాన్ని తలపించేలా వచ్చిన గుంపు.. చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలో ఉన్న రంగరాజన్ ఇంట్లోకి చొరబడ్డారు. రంగరాజన్‌ను కింద కూర్చోబెట్టి.. వీరరాఘవ రెడ్డి అనే వ్యక్తి ప్రశ్నలు సంధిస్తూ, ఏమి తెలియదని, పురోహితుని రూపంలో ఉన్న కపట వేషధారి అంటూ దూషించాడు. తాము రామరాజ్య స్థాపన కోసం పోరాడుతున్నామని, తమకు సహకరించాలని బెదిరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అయితే... ఈ ఘటన ఫిబ్రవరి 07వ తేదీన తెల్లవారుజామును చోటుచేసుకోగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అర్చకులు రంగరాజన్, ఆయన కుమారుడు చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ కలిసి మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంట్లోకి గుంపుగా వచ్చిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డవగా.. వాటిని పోలీసులకు సమర్పించారు.

ఇక్ష్వాకు వారసులమని చెప్పుకునే కొంత మంది వ్యక్తులు, ప్రైవేట్ సైన్యాలతో తమ రామరాజ్యాన్ని స్థాపించాలని పోరాడుతున్నామని.. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరారని.. అందుకు తాను నిరాకరించానని పోలీసులకు రంగరాజన్ తెలిపారు. రామరాజ్యం పేరుతో వచ్చిన వ్యక్తుల మాట నిరాకరించినందుకు తన కుమారుడిని తీవ్రంగా హింసించారని.. తనపైన దాడి చేశారని ఫిర్యాదులో తెలిపారు. దాడికి పాల్పడిన వారితో పాటు పరోక్షంగా వారికి సహకరించిన వ్యక్తులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రంగరాజన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రధాన నిందితుడైన వీర రాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే.. ప్రస్తుతం రంగరాజన్ క్షేమంగా ఉన్నాడని.. ఆయన సేవలను కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది.

# కిలోమీటరుకు 372 కోట్లు!

హైదరాబాద్ : మెట్రో రెండోదశ నిర్మాణంలో భాగంగా పలు కారిడార్లలో అంచనా వ్యయం భారీగా పెరిగింది. రాయదుర్గం–కోకాపేట్ మార్గంలో కిలోమీటరుకు సగటున రూ.372 కోట్లు వ్యయం కానున్నట్లు సమాచారం. హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల ధరలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిన నేపథ్యంలో 'హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్' (హెచ్‌ఏఎంఎల్) అధికారులు నిర్మాణ ఖర్చులను సైతం పెంచారు. కారిడార్ల నిర్మాణానికి కావాల్సిన భూములను కలుపుకొని ప్రాజెక్టు వ్యయాన్ని నిర్ధారించారు. ప్రాజెక్టు సమగ్ర నివేదిక (డీపీఆర్)లో ఈ మేరకు పొందుపరిచారు. హైదరాబాద్ నగరంలో మెట్రో రెండో దశ విస్తరణలో భాగంగా పార్ట్–ఏ కింద నాగోల్–శంషాబాద్ ఎయిర్‌పోర్టు (36.8 కి.మీ.), రాయదుర్గం– కోకాపేట్ నియోపోలీస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్–హయత్‌నగర్ (7.1 కి.మీ.) మార్గాలను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అలాగే పార్ట్–బీ కింద శంషాబాద్ ఎయిర్‌పోర్టు–ఫోర్త్‌సిటీ (40 కి.మీ.), జేబీఎస–శామీర్‌పేట్ (22 కి.మీ.), ప్యారడైజ్–మేడ్చల్ (23 కి.మీ.) మార్గాలను ప్రతిపాదించారు. పార్ట్–ఏ కింద ఉన్న 5 కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌ను గతేడాది నవంబర్ 4వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. మార్చిలో సంబంధిత అనుమతి లభించనున్నట్లు హెచ్‌ఏఎంఎల్ అధికారులు చెబుతున్నారు.

## కి.మీ.కు రూ.317 కోట్లు

రెండో దశ ప్రాజెక్టులో ఒక కి.మీ.కు సగటున రూ.317 కోట్ల వ్యయం అవుతుందని మెట్రో అధికారులు అంచనాలు రూపొందించారు. కాగా, ఇదే సెకండ్ ఫేజ్‌లో బెంగళూరులో ఒక కి.మీ.కు సగటున రూ.533 కోట్లు, చెన్నైలో రూ.531 కోట్లతో పనులు చేస్తున్నారని, వాటితో పోల్చితే మన వద్ద నిర్మాణ వ్యయం తక్కువగా ఉందని, ఎక్కువగా భూసేకరణ లేకపోవడమే దీనికి కారణమని అధికారులు చెబుతున్నారు. ఎంజీబీఎస–చాంద్రాయణగుట్ట,

# బీఆర్ఎస్ హయాంలో కొండగట్టు ఆలయ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

ఆదివారం కొండగట్టు ఆంజనేయస్వామిని ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా కొండగట్టు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.

తమ ప్రభుత్వం కొండగట్టు మెట్లదారి, కోనేరు, షెడ్లు, దీక్ష విరమణ మండపం పనులు చేపట్టిందన్నారు. కొండగట్టు ఘాట్‌రోడ్డు అభివృద్ధి పనులపై ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులను వచ్చే హనుమాన్ జయంతిలోగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కవిత వెంట మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉన్నారు.



# వేసవి కి ముందే ఎండలు

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం




మొదటి పేజీ తరువాయి

జిల్లాలో 37.6 డిగ్రీ సెల్సియస్గా నమోదైనట్టు వెల్లడించింది. మరో 2 రోజులూ ఎండల తీవ్రత కొనసాగుతుందని, పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2–4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని, కొన్నిచోట్ల 5 డిగ్రీలు అధికంగా కూడా రికార్డవ్వొచ్చని స్పష్టంచేసింది. జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# ఆటో ఎక్కిన యువతిపై డ్రైవర్ అత్యాచారయత్నం

మొదటి పేజీ తరువాయి



యువతికి సరిగ్గా మాటలు రావు. దీంతో ఆమె చెప్పే అడ్రస్ ఆటో డ్రైవర్ గుగులోత్ కుమార్‌కు అర్థం కాలేదు. పక్కనే ఉన్న మరో డ్రైవర్ యువతి దగ్గర ఉన్న సెల్ నంబర్‌కు ఫోన్ చేసి అడ్రస్ కనుక్కున్నాడు. అనంతరం కుమార్‌కు అడ్రస్ చెప్పాడు. యువతి ఆటోలో ఎక్కగా.. అందులో అప్పటికే మరో వ్యక్తి ఉన్నాడు. అయితే ఆమె చెప్పిన అడ్రస్‌కు కాకుండా డ్రైవర్ కుమార్ హేమచంద్రాపురం రోడ్డులోని రైల్వే గేట్ పక్కన గల అటవీ ప్రాంతంలోకి ఆమెను తీసుకెళ్లాడు.

అది గమనించిన యువతి.. ఎక్కడికి తీసుకెళ్తున్నారని సైగలతో డ్రైవర్‌ను నిలదీసింది. ఈ క్రమంలోనే ఆటో డ్రైవర్ కుమార్ , మరో వ్యక్తి ఆమెపై అత్యాచారానికి యత్నించారు. వారి చెర నుంచి తప్పించుకున్న యువతి.. రైల్వే గేట్ వైపు పరుగులు తీసింది. అక్కడ ఉన్న ఉద్యోగికి సైగలతో విషయం చెప్పింది. యువతి వద్ద ఉన్న నంబర్‌కు ఫోన్ చేసిన రైల్వే ఉద్యోగి జరిగిన విషయం చెప్పారు. అక్కడకు చేరుకున్న యువతి బంధువులు.. జరిగిన విషయంపై ఆరా తీశారు.బస్టాండ్ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలించి ఆటోడ్రైవర్‌ను గుర్తించారు. అంతకు ముందు అడ్రస్ కోసం కాల్ చేసిన ఆటో డ్రైవర్ ద్వారా కుమార్ అడ్రస్ కనుకున్నారు. పట్టణంలోని సూపర్‌బజార్ నుంచి మెయిన్ హాస్పిటల్ వెళ్లే మార్గంలో ఆటో డ్రైవర్‌ను గుర్తించారు. వీరిని చూసిన కుమార్ పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రెండు కార్లు, మరో ఆటోను ఢీకొట్టాడు. అయినా పట్టు వదలకుండా సినీఫక్కీలో అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

# 14 ఏళ్ల కొడుకును కొట్టి చంపిన కన్నతండ్రి..

మొదటి పేజీ తరువాయి

అయితే.. గత కొంతకాలంగా తండ్రి సైదులు మద్యానికి బానిసయ్యాడు. నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చి.. కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడు. ఇలా రోజూ జరుగుతూనే ఉంది. కాగా.. చిన్న కుమారుడు భాను (14) చౌటుప్పల్ లోని అన్న మెమోరియల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం (ఫిబ్రవరి 8) రోజున తన స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో భాను కూడా పాల్గొన్నాడు. ఫేర్‌వెల్ పార్టీ వల్ల కాస్త ఆలస్యం కావటంతో.. భాను ఇంటికి వెళ్లేసరికి రాత్రయ్యింది.

దీంతో.. అప్పటికే మద్యం సేవించిన ఉన్న తండ్రి సైదులు ఎందుకు ఆలస్యమైందంటూ కొడుకును ఇష్టమున్నట్టు కొట్టాడు. మద్యం మత్తులో విచక్షణారహితంగా కొట్టటంతో.. భానుకు ఛాతిపై బలంగా దెబ్బలు తగిలాయి. దీంతో.. భాను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. భానును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టుగా నిర్ధారించారు.

అయితే.. భానుకు పోస్టుమార్టం అవసరం లేదని మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువచ్చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు కూడా పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తాను కొట్టటం వల్లే కొడుకు చనిపోయాడన్న విషయాన్ని ఎవరికి చెప్పొద్దని భార్యను కూడా సైదులు బెదిరించాడు. తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా భాను మృతదేహాన్ని ఖననం చేసేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే.. గ్రామస్తులకు అసలు విషయం తెలిసి.. వెంటనే పోలీసులకు చెప్పారు. ఇంకేముంది రంగంలోకి దిగిన పోలీసులు అంత్యక్రియలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది.

చివరికి భాను తండ్రి కొట్టటం వల్లే చనిపోయినట్టుగా తేలింది. పోలీసులు భాను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి సైదులు మీద కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బీజేపీ సీఎం రాజీనామా

మొదటి పేజీ తరువాయి

మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్.. తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాకు ఆయన అందజేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో శనివారం సీఎం బీరెన్ సింగ్ సమావేశమయ్యారు. అనంతరం బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా మణిపూర్‌లో అల్లర్లు జరుగుతోన్నాయి. దీంతో సీఎం బీరెన్ సింగ్‌పై విమర్శలు వెల్లువెత్తాయి.

2023, మే మాసంలో ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన మణిపూర్‌లో రెండు తెగలు.. మైతేయి, కూకీ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో దాదాపు 300 మంది మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. లక్షలాది మంది ప్రాణ భయంతో ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ఆ నాటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులు పూర్తిగా క్షీణించాయి. అలాంటి వేళ ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీరెన్ సింగ్ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అనంతరం ఆ ప్రభుత్వానికి పలు పార్టీలు తమ మద్దతును ఉపసంహరించుకొన్నాయి. అయినా మణిపూర్‌లో బీజేపీకి ఎమ్మెల్యేల సంఖ్య బలం బాగానే ఉంది. దీంతో ఆ పార్టీ అధికారంలో కొనసాగుతోంది. అయితే ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను మార్చాలంటూ ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే న్యూఢిల్లీలోని అగ్రనాయకత్వానికి వరుస లేఖలు సంధించారు. అదీకాక.. మణిపూర్‌లో హింస చెలరేగడంతో... ఆ రాష్ట్రంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం పర్యటించారు. స్థానికులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా క్షీణించిందంటూ ఈ నేపథ్యంలో మణిపూర్‌లో పర్యటించి.. ఆ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వాలంటూ ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ సూచించిన సంగతి తెలిసిందే. మరోవైపు.. బీరెన్ సింగ్‌పై సోమవారం అసెంబ్లీలో అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధమైంది. అలాంటి వేళ.. బీరెన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

# సంత్ సేవాలాల్ జయంతి నీ ఫిబ్రవరి 15వ తారీకు నాడు సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్

**లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్**





హనుమకొండ,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హనుమకొండ జిల్లా బాలాజీ బంజారా కాలనీ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15వ తారీకు రోజున జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నాము కాబట్టి గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కాబట్టి ఫిబ్రవరి 15వ తారీఖు నాడు గవర్నమెంట్ తరపున సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించాలని రెండో డివిజన్ కార్పొరేటర్



లావుడియా రవి నాయక్ లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ పోరిక ఈశ్వర్ సింగ్ ఎం రామ్ చందర్ సోక్లా జవహర్లాల్ నాయక్ దేవ్ సింగ్ రాందాస్ ధర్మానాయక్ రాజు నాయక్ రమేష్ వెంకయ్య నాయక్ రామ్ సింగ్ రామ్ చంద్రనాయక్ పన్యా నాయక్ లాలు కిషన్ మంజీ శ్రీను వెంకటేష్ బోడ రాజేందర్ భూక్య కిరణ్ మాలోత్ రాజు పులి భూక్య మోహన్ నాయక్ హరిలాల్ నాయక్ ప్రతాప్ హనుమంతు శ్రీను నాయక్ మురళి నాయక్ రవినాథ్ రవి, మానసింగ్ జెట్ మాల్ కిషన్ తారా చంద్ కళ్యాణ్ శ్రీను సుమన్ హరి సింగ్ ఈశ్వర్ బిక్షపతి పవన్ కిషోర్ శంకర్ వెంకన్న లక్ష్మణ్ రమేష్ విజయ్ రవీందర్ యాకోబ్ రవి జగన్ సునీల్ నగేష్ మొదలైన వారు పాల్గొని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించకపోతే లంబాడ లైవ్ ఐక్యవేదిక రాష్ట్ర జిల్లా మండల నాయకులు గిరిజనుల ఆధ్వర్యంలో ధర్నాకు మరియు నిరసన తెలపటకు సిద్ధంగా ఉంటామని పిలుపునివ్వడం జరిగింది

# బిజెపి మండల అధ్యక్షులు కందుకూరి శివ కుమార్ ఆధ్వర్యంలో, జెడ్ పీ హెచ్ ఎస్, కోట్ పల్లి స్కూల్ లో నమో కేసర్ వాలిబాల్ టోర్నమెంట్.





వికారాబాద్ ,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల బిజెపి అధ్యక్షుడు కందుకూరి శివకుమార్ ఆధ్వర్యంలో నమో కేసర్ వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది,వాలీబాల్ టోర్నమెంట్ ను స్థానిక ఎస్ ఐ గఫార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని, స్థాయిని, క్రీడా స్ఫూర్తిని చాటుకుని విజయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయ్యాలని చెబుతూ,క్రీడాకారులకు మరియు నిర్వ హకులకు అభినందనలు తెలియజేశారు. నమో కే ఎస్ ఆర్ వాలీబాల్ టోర్నమెంటుకు టి, రాజు ,ఇస్మాయిల్, సురేందర్,షానవాజ్ ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు,నమో కేసర్ వాలిబాల్ టీమ్ టీమ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# డా.జయప్రసాద్‌కు రెండవ సారి ఉత్తమ అవార్డు, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందజేత

**తాండూరు వైద్యునికి దక్కిన గౌరవం.**




వికారాబాద్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన ప్రముఖ వైద్యులు, డా.జయప్రసాద్(జనరల్ సర్జన్)కు మరోసారి ఉత్తమ అవార్డు దక్కింది. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ బిష్ణదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ డా.జయప్రసాద్ కు ఉత్తమ అవార్డును అందజేశారు.గత నెల జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా డా. జయప్రసాద్ జిల్లా ఉత్తమ వైద్యుడుగా అవార్డును పొందారు. తాజాగా నెల రోజుల వ్యవధిలోనే మరోసారి ఉత్తమ అవార్డును దక్కించుకున్నారు. తాండూరు వైద్యుడికి దక్కిన గౌరవానికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డా.జయప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.జయప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డులు తనపై గౌరవాన్ని, బాధ్యతను పెంచాయన్నారు. ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# సమరశీల కార్యకర్త గంగాధరని నాగేశ్వరరావు




కారేపల్లి,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ప్రజా ఉద్యమాలలో సిపిఎం పార్టీని రక్షించడంలో పార్టీ అభివృద్ధికి పేద ప్రజల సమస్యల పరిష్కారానికై అనేక కేసులు నిర్బంధాలను అనుభవించిన సమరసిల కార్యకర్త గంగాధరనీ. నాగేశ్వరావు అని సిపిఎం సీనియర్ నాయకులు వద్దే అజయ్ బాబు కొనియాడారు. సిపిఎం సీనియర్ విశ్వనాథపల్లి నాయకులు గంగాధర్ ని నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడంతో అతని మృతదేహం పై జండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు,విశ్వనాథపల్లి మాజీ ఎంపీటీసీ అజయ్ బాబు మాట్లాడుతూ విశ్వనాథపల్లి ఉమ్మడి పంచాయితీలో గంగాధర్ ని నాగేశ్వరరావు పార్టీ అభివృద్ధికి తీవ్ర మైన కృషి చేశారని పార్టీకి వచ్చిన ఆటుపోట్లలో శత్రువులను అడ్డుకోవడంలో ముందు నిలిచారని ఈ సందర్భంగా జరిగిన ఉద్యమాలలో పేద ప్రజల సమస్యలపై వ్యవసాయ కూలీ రైతు పోరాటాల్లో ముందున్నారని తెలిపారు గంగాధరని కుటుంబం అంటే సిపిఎం సిపిఎం అంటే గంగాధరని కుటుంబంగా వెలుగొందారని అలా పేద ప్రజల కోసం కడవరకు ఎర్రజెండా చేతబట్టి జీవించిన జీవితం ధన్యమైనదని ఆయన తెలిపారు వారి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలు పోరాడటమే నాగేశ్వరరావుకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు,మండల కమిటీ సభ్యులు రేగల్ల మంగయ్య, శాఖ కార్యదర్శి ఎస్ కే సైదులు,సీనియర్ నాయకులు హమాలీ సిఐటియు మేస్త్రి ఎస్ కే సైదులు,ఇమ్మడి నరసయ్య, ఇంద్రారెడ్డి, దొంతూ అనంతరాములు తదితరులు ఉన్నారు.

# కబ్జాదారులకు సహకరిస్తున్న ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలి.. ఆకుల సతీష్



నిజాంపేట్ ,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):సర్వేనెంబర్ 233/21 నిజాంపేట్ ప్రభుత్వ భూమికి రెవెన్యూ ఎన్ఓసి , స్కెచ్ ప్లాన్ లేకుండా వెయ్యి గజాల స్థలం కబ్జా చేసుకుని అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం పై అడిషనల్ కలెక్టర్ ఆర్డిఓ స్పందించి ఆర్ఐ పంపించిన అనుమతి పత్రాలు చూపించండి కబ్జాదారులు ఎమ్మార్వో చెప్తానే పని ఆపుతామని, డాక్యుమెంట్లో ఎమ్మార్వోకి ఇచ్చినమని దబాయిస్తున్నారంటే కారణం ఎమ్మార్వో ఫోన్లో అందుబాటులోకి రాకుండా పోవడమే.. పైగా ఎమ్మార్వో అండ చూసుకొని రెచ్చిపోతున్న కబ్జాదారులు..

ఇదేనా ప్రభుత్వ భూములను పట్టపగలే కబ్జా చేసుకుంటుంటే పాడాల్సిన ఎమ్మార్వో అని అందుబాటులోకి రాకుండా ఫోన్ ఎత్తకుండా సహకరిస్తున్నారు.. కాంగ్రెస్ పాలనలో ఇదేనా ప్రభుత్వం కాపాడడం.. కబ్జా దారులను/సహకరిస్తున్న ఎమ్మార్వో ను వదిలే ప్రసక్తే లేదు అని ఆకుల సతీష్ మరియు కాలనీ ప్రజలు పేర్కొన్నారు.. అంతేకాకుండా రేపు ప్రజావాణిలో కబ్జాదారులకు సహకరిస్తూ చర్యలు తీసుకొని ఎమ్మార్వో ని సస్పెండ్ చేయాలని కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తామని చెప్పారు

# 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న 2003 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు.




కొండాపూర్,09 ఫిబ్రవరి( క్రాంతిన్యూస్ ):పేగు బంధం కాదు రక్త బంధం అసలే కాదు ఎవరు ముడి వేయకుండా ముడిపడిన బంధం ఇది 2002 2003 పూర్వ విద్యార్థుల స్నేహబంధం అని పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం కొండాపూర్ మండలం లోని అనంతసాగర్ లోని సత్య వివాహ వేదిక లో 22వసంతాల 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కొండాపూర్ మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాలలో విద్యార్థులంతా 22 ఏళ్ల తర్వాత అనంత సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలాలో 2002=2003 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకే చోట కలవడం ఆనందంగా ఉందన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు ఉద్యోగాల్లో వ్యాపారంగంలో మంచిగా స్థిరపడడాన్ని తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని తమ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయ ప్రేమతో పలకరించుకున్నారు మధుర జ్ఞాపకాలతో మైమరిచారు .తమ స్కూల్ డేస్ జ్ఞాపకాలతో చిన్నపిల్లల్లా మారి పాటలకు గెంతులేసి ఆనందం లో మునిగి తేలారు. తమకు చదువులు చెప్పిన గురువులకు శాలువాలతో పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం,రవి, మానయ్య, ఆనందం, కృష్ణయ్య, వినోద్, చంద్రయ్య,బక్కయ్య, అశోక్, ఆగమయ్యా, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .

# జెడ్పిటిసి, ఎంపీపీ ఎస్సీలకు అవకాశం కల్పించాలి.

**20 సంవత్సరాల నుండి జెడ్పిటిసి,ఎంపీపీ అవకాశం దక్కలేదు.**
**మండలం ఏర్పాటయ్యాక ఎస్సీ మహిళకు దక్కని అవకాశం.**

కొండాపూర్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రిజర్వేషన్లు ఏ విధంగా వస్తాయో అని ప్రధాన పార్టీల నాయకుల లో ఉత్కంఠ నెలకొంది జెడ్ పి టి సి ఎంపీపీ ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ కానీ గ్రామాలలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన పార్టీలకు చెందిన ఎస్సీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. 1994-95 లో ఎస్సీ జనరల్ జెడ్పిటిసి అవకాశం వచ్చింది మళ్లీ ఇప్పటివరకు జెడ్పిటిసి అవకాశం రాలేదు 2001లో ఎంపీపీ ఎస్సీ జనరల్ అవకాశం రాగా ఇప్పటివరకు మళ్లీ అవకాశం రాలేదని కొండాపూర్ మండలం ఏర్పడ్డాక ఇప్పటివరకు ఎస్సీ మహిళకు జడ్పిటిసి గాని ఎంపీపీ కానీ అవకాశం దక్కలేదని ఈసారి కచ్చితంగా ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని అధికారులు ఎలాంటి వత్తిడీలకు తలగకుండా న్యాయబద్ధంగా ఎస్సీలకు అవకాశం కల్పించాలని మండలంలోని అన్ని ప్రధాన పార్టీల ఎస్సీ నాయకులు ఎర్రోళ్ల రవి, సంద గళ్ళ సునీల్, ప్రేమానందం, తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

# తబితా ఆశ్రమం లో అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ఏ ఐ టి యు సి వై గట్టయ్య కుమారుడు)వై.లెనిన్ పుట్టిన రోజు వేడుకలు.




రామగుండం,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి ఆశీస్సులు అందజేసిన ఏఐటియుసి వై గట్టయ్య దంపతులు.రామగుండం తభితా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ పుట్టిన రోజు సందర్భంగా లెనిన్ తల్లి తండ్రులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై గట్టయ్య, వారి సతీమణి రాజేశ్వరి దంపతులు ఆశ్రమ పిల్లల సమక్షంలో తన కుమారుడు లెనిన్ చే పుట్టిన రోజు కేక్ ను కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమ పిల్లలకు అన్నదానం నిర్వహించి వారికి శుభాశీస్సులు అందజేశారు. ఆశ్రమ పిల్లలందరూ మంచిగా చదువుకొని దేశానికి సేవలు అందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గట్టయ్య ఆకాంక్షించారు. నిరాశ్రయులైన పిల్లలను చేరదీసి వారికి జీవనం తో పాటు విద్యా బుద్ధులు చెప్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ విమల దంపతుల ను గట్టయ్య అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# టిబిఈఎస్ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా లావుద్య గోవర్ధన్

## హర్షం వ్యక్తం చేసిన గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణ



వరంగల్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):టిబిఈఎస్ఎస్ తెలంగాణ రాష్ట్రం నియామకం, తెలంగాణ రాష్ట్రంలో టిబిఈఎస్ఎస్ సంఘాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుండి రాష్ట్ర పదవులను ఆయా జిల్లా బాధ్యులతో సంప్రదింపులు జరిపి జిల్లాలకు చెందిన నాయకులను టిబిఈఎస్ఎస్ రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పించడం జరిగింది, ఈ కమిటీలో హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది,టిబిఈఎస్ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా లావుద్య గోవర్ధన్ ని టిబిఈఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతానికి లావుద్య గోవర్ధన్ పరకాల అర్టీసి డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు టిబిఈఎస్ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా లావుద్య గోవర్ధన్ నియామకం పట్ల పరకాల ఆర్టీసీ డిపోఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు

# రాష్ట్ర బడ్జెట్లో గొర్ల కాపరులకు ప్రాధాన్యత నివ్వాలి

**జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్**




కరీంనగర్ జిల్లా క్రైమ్ బ్యూరో, 09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్ సిడిసినిధుల్లో గొర్రెల పెంపకం దారులకు సరిపడా నిధులు కెటాయించ లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో గొర్ల కాపురాలకు ప్రాధాన్యత నివ్వాలని కాల్వ సురేష్ అన్నారు .గొర్రెలు మేకలు పెంపకదారుల సంఘం జి ఎం పి ఎస్ గన్నేరువరం మండల సమావేశం మండల కేంద్రము లో మండల అధ్యక్షుడు మీసం రాములు యాదవ్ అద్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టినటువంటి బడ్జెట్ వృత్తి దారులైన గొర్రెల పెంపకం దారులకు ఎన్ సి డి సి నిధులు సరిపడా కేటాయించకపోవడం చాలా అన్యాయమని దీనికి నిరసనగా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు గొర్రెల మేకల పెంపకదారుల సంఘం కరీంనగర్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో గొర్ల కాపురాలు అయిన గొల్ల కురుమలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నిరసన తెలిపాలని తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయేటువంటి బడ్జెట్లో గొర్ల కాపరులైన గొల్ల కురుమలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని 75 శాతం సబ్సిడీ గొర్రెల పంపిణీ రెండో విడత మొదలు చేసి నగదు బదిలీ ద్వారా చేపట్టాలని ఈ బడ్జెట్లో అందుకు తగిన నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల ఎల్లయ్య యాదవ్, మండల నాయకులు పాశం వేణు యాదవ్, పెంకర్ల ప్రశాంత్ యాదవ్, తమ్మనవెని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాన్ మసాల స్థావరాలపై దాడులు

**-35 లక్షల రూపాయల గుట్కా ప్యాకెట్ల పట్టివేత**
**పోలీసులకు అప్పగించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు.**



వికారాబాద్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):వికారాబాద్ జిల్లా,తాండూరు పట్టణంలో పాన్ మసాల ప్యాకెట్లు ఉన్న స్థావరాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు.35 లక్షల రూపాయల విలువైన ప్యాకెట్లను పట్టుకుని స్థానిక తాండూర్ పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ వారి బృందం,తాండూరు పట్టణంలోని ధన్ గర్ గల్లిలో దాడులు నిర్వహించారు. రామకృష్ణ అనే వ్యక్తికి సంబందించిన పావని కిరాణ మర్చంట్ లో దాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో 35లక్షల రూపాయల విలువైన పాన్ మసాల ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని పట్టణ పోలీసులకు అప్పగించారు. మరోవైపు ఈ సంఘటనపై పట్టణ సీఐ సంతోష్ కుమార్ ను వివరణ కోరగా, పాన్ మసాలకు సంబంధించిన జీఎస్టీ బిల్లులు లేకపోవడంతో స్వాదీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. యజమానులు బిల్లులు చూపించడంతో వాటిని తిరిగి అప్పగించినట్లు వెల్లడించారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ టౌన్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):నేడు (అనగా) ఫిబ్రవరి 10, సోమవారం, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,ఎన్నికల కోడ్, ఎమ్మెల్సీ, నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు,కావున ప్రజలు గమనించి ప్రజా వాణి దరఖాస్తులతో ఈసోమవారం కార్యాలయంకురావద్దని సూచించారు.

# ఆరూరి రమేష్ ని పరామర్శించిన పింగిళి




హసన్ పర్తి,,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి.రమేష్ తల్లిగారైన ఆరూరి వెంకటమ్మ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిళి. వెంకట్రాంనరసింహారెడ్డి. కార్యక్రమం లో తనతో పాటు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.పిఎసిఎస్ చైర్మన్లు బిల్లా ఉదయ రెడ్డి,రాజేష్ గౌడ్,గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, జిల్లా నాయకులు అనిల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మదన్ గౌడ్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు శ్రీరామ్,కుమారస్వామి,భగత్,మొగిలి,జీవన్ రెడ్డి,సుధాకర్, రాజు,సురేందర్,శ్రీనివాస్, మార్కెట్ మాజీ డైరెక్టర్ రాజు నాయక్,మండల సీనియర్ నాయకులు లైసెన్స్ వెంకన్న, జన్నురవి,రాజు,సురేందర్, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా చేయూత

**వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు**




హసన్ పర్తి,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామంలో కుక్కముడీ మొగిలి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గౌరు రాజిరెడ్డి, బండారి మొగిలి, చందరాజు సంతోష్, మాదం దేవేందర్, బైరి సునీల్,తోట భాస్కర్, కుక్క మోడీ రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య

**మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం. పి. అహమద్**

**340 మందికి పైగా బాలికలకు స్కాలర్షిప్స్ ప్రకటించిన మల్బార్ గోల్డ్ అండ్ డైమండ్ వరంగల్ షోరూం**


మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం. పి. అహమద్

ములుగు జిల్లా ప్రతినిధి,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఈ ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ అన్నారు. విద్యా అవకాశాలను విస్తృతం చేయడం, జీవితాలను మార్చడం, మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం అని ఆయన అన్నారు మా స్కాలర్షిప్ ప్రోగ్రాం ద్వారా సమాజంలో యువతులకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి మేము కట్టుబడి ఉన్నామని తద్వారా వారు తమ జీవిత ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకొని తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటారని సమాజానికి అర్థవంతంగా ఉపయోగపడతారని అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజున పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ప్రకటించిన మల్బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వరంగల్ షోరూం వారి కార్యక్రమానికి ఉద్దేశించి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జోనల్ హెడ్ శానిబ్ మాట్లాడుతూ తమ సంస్థ తరఫున 340 మందికి పైగా బాలికలకు స్కాలర్షిప్ ఇస్తున్నామని ఈ సంస్థ 1999 సంవత్సరంలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించబడిందని మలబార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అన్నింటికీ ఇది సిఎస్ఆర్ విభాగం అని అన్నారు మలబార్ గ్రూపు లాభాలలో 5% వరకు సామాజిక సేవ దాతృత్వ కార్యక్రమాలకు కేటాయిస్తున్నామని మలబార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యకలాపాలు దేశవ్యాప్తంగా ఉన్న మలబార్ గ్రూప్ యొక్క ఫ్లాట్ షిప్ కంపెనీ అయిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ ద్వారా స్థానిక కమ్యూనిటీలలో పనిచేస్తున్న సంస్థల మద్దతుతో అమలు చేస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు మొదటిగా, వికలాంగుల కు సంబంధించిన పిల్లలకు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసామని, ఈ కార్యక్రమంలో ఏడాది భారతదేశ వ్యాప్తంగా 21000 మంది బాలికల విద్యకు మద్దతుగా 16 కోట్ల రూపాయలను కేటాయించామని తెలంగాణ రాష్ట్రంలోని 116 కళాశాలలో చదువుతున్న 39 మంది బాలికల విద్యకి మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలో ఈ స్కాలర్షిప్ కార్యక్రమాన్ని 3.14 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు వీరిలో ములుగు జిల్లా వరంగల్ జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన 180 కి పైగా మంది విద్యార్థులు కు ఆదివారం ములుగు డిఎల్ఆర్ గార్డెన్స్ లో స్కాలర్షిప్లను అందించామన్నారు. వరంగల్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం నుండి మొత్తం 340 కి పైగా స్కాలర్షిప్ లను ప్రకటించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్లిచ్చి వారి భవిష్యత్తుకి సహకరిస్తున్న మలబార్ గ్రూప్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డైరెక్టర్ అజీష్ అహమ్మద్,

మార్కెటింగ్ హెడ్ రాకేష్, మార్కెటింగ్ మేనేజర్ వంశీ, స్టోర్ మేనేజర్ ముస్తఫా మిగతా సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ లో యువతకు మరోసారి అన్యాయం

**- డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద సుచందర్**



వరంగల్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశ యువతకు మరోసారి తీవ్ర నిరాశను మిగిల్చిందని డివైఎఫ్ఐ మండలం కార్యదర్శి మంద సుచందర్ అన్నారు.ఆదివారం హసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద ఏర్పాటు చేసిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సుచందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు, విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు తగిన ప్రణాళికలు లేకుండా, కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా బడ్జెట్ రూపొందించబడిందని అన్నారు.దేశంలో నిరుద్యోగిత తీవ్రంగా పెరుగుతుండగా, కొత్తగా ఉద్యోగ అవకాశాలు సృష్టించే విధమైన చర్యలు ఈ బడ్జెట్లో కనిపించలేదని,ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల కోత కొనసాగిస్తూ, నిరుద్యోగ యువతను మరింత నిరాశకు గురిచేశారని తెలిపారు.విద్యా రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించి,ప్రభుత్వ విద్యా సంస్థలకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని అన్నారు.ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం, సామాన్యుల పిల్లలకు ఉన్నత విద్యను కలవరపెట్టేలా ఉందని అన్నారు.కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ, శాశ్వత ఉద్యోగ భద్రతను దూరం చేస్తోందని,అర్థిక అసమతుల్యతను పెంచే విధంగా కార్మిక హక్కులను హరించే విధానం కొనసాగిందని తెలిపారు.

విద్యార్థి రుణాలపై వ్యాజ్యాలు పెరిగాయని,స్కాలర్షిప్లు తక్కువయ్యాయని సామాన్య వర్గాల విద్యార్థులకు సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.ఈ బడ్జెట్ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా ఉందని,డివైఎఫ్ఐ ఈ బడ్జెట్ను ఖండిస్తూ, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని సుచందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి, మండల కార్యకర్తలు సుమన్, హర్ష, సుధాకర్, తిరుపతి, వెంకన్న, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మండలంలో ఘనంగా పిఆర్టీయు TS 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




తొర్రూర్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): తొర్రూరు మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల సంఘం (పిఆర్టీయుటిఎస్ ) 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు శ్రీ జినుగ విప్లవ్ రెడ్డి గారి చేతుల మీదుగా పిఆర్టీయు జెండా ఆవిష్కరణ గావించబడింది.

సంఘం వ్యవస్థాపకులలో ఒకరైన మహబూబాబాద్ ముద్దుబిడ్డ శ్రీ శ్యామల యాదగిరి గారికి నివాళులర్పిస్తూ, ఈ రోజు పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ సాధనకు తొలి అడుగు వేసిన చారిత్రక ఘట్టం అని నేతలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పిఆర్టీయుటిఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డిలిమాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులు మొదట్లో జీతం కూడా పొందలేని పరిస్థితి నుండి, నేడు అన్ని హక్కులు, సౌకర్యాలు పొందే స్థాయికి రావడం గొప్ప విజయమని" అన్నారు. పిఆర్టీయు ఉపాధ్యాయుల సమస్యలను ముందే గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే సంఘమని అభిప్రాయపడ్డారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టీయు అభ్యర్థికి మద్దతు

త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుండి అధికార అభ్యర్థి శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆయన గెలిచిన వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు, పిఆర్సి , సిపిఎస్ రద్దు, డిఎ లు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గతంలో పిఆర్టీయు అనేక ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో ) తెచ్చిన చరిత్ర కలిగిన సంఘమని నాయకులు గుర్తు చేశారు.

ఉపాధ్యాయుల సత్కారం


ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంఘానికి విశేష సేవలు అందించిన పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు శ్రీ డ్ . భాస్కరా చారి, శ్రీ కమలాకర స్వామి గార్లను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పులి ముత్తిలింగం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పల్లా వేణు మాధవ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, ధరావత్ శంకర్ నాయక్, చీకటి వెంకన్న, కె. నర్సింహా రెడ్డి, జిల్లా బాధ్యులు కొల్లూరు అశోక్, గునిగంటి శ్రీనివాస్, ఎండీ . యాకుబ్ అలీ, ఎస్కె . దర్గా హుస్సేన్, రాయిపెల్లి యాకయ్య, కొండం వసుందర్, ఎల్ . యాదవ రెడ్డి, ఎం . శ్రీనివాస చారి, పి . వెంకటేశ్వర్లు, కే . చంద్రశేఖర్ రెడ్డి, గోపు రాజేశ్వర్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఆర్టీయుటిఎస్ ను మరింత బలోపేతం చేయాలని, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,గ్రామ కమిటీల ఎన్నికలు



కరీంనగర్ ,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా వంతెన లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా శీలం తిరుపతి రెడ్డి, గంగారం గ్రామ శాఖ అధ్యక్షులుగా గుడెపు కోమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల శ్రీనివాస్. బొంతుపల్లి గ్రామ అధ్యక్షులుగా జున్నుతుల కోమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చొప్పరి రమేష్. గన్ముక్కుల గ్రామ అధ్యక్షులుగా కట్కూరి ఉపేందర్ రెడ్డి మరియు గాజుల శ్రీనివాస్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా వారి ఎన్నిక వారం రోజులలో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి టీపీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, నల్ల కొండల్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్, జున్నుతుల మధుకర్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కనకం వెంకటస్వామి,పుల్లూరి కుమార్ ఎండీ సలీం,మార్కెట్ డైరెక్టర్ ఎండీ రషీద్, తాళ్లపెల్లి తిరుమలేష్, సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్, బావు సంపత్,తదితరులు పాలుగొ న్నారు.

# విద్యారణ్య అవాస(కేశవపురం) విద్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు





కరీంనగర్, 09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మన స్థానిక జమ్మికుంటలోని వైద్య బృందం మన విద్యారణ్య ఆవాస విద్యాలయంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మన వైద్య బృందమంతా విద్యార్థులను పరిశీలించి ఆరోగ్య రక్షణకు తగిన సూచనలు ఇచ్చి, అలాగే అవసరమైన మెడిసిన్ అందించడం జరిగింది. ఆవాస పాఠశాల సమితి అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చొరవతో ఈ వైద్య బృందమంతా పాల్గొని విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు పాఠశాల తరఫున వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల్సాని సుధాకర్ రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కొత్తరేషన్ కార్డు లా కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**చింతల నిర్మల రెడ్డి టీపీసీసీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్**



కరీంనగర్ ,ఫిబ్రవరి 9 (క్రాంతిన్యూస్ ) : కరీంనగర్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని చింతల నిర్మల రెడ్డి టీపీసీసీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొనఅనంతరం పాత రేషన్ కార్డులలో పేర్లు తప్పులు ఒప్పులు సరి చేసుకోవాలని అన్నారు అదనంగా చేర్చడానికి సైట్ ఓపెన్ అయింది అర్హులైన లబ్ధిదారులు రేపటి నుంచి మీ దగ్గర్లోని మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు లుచేసుకోవడానికి నిర్దిష్ట సమయం ఏమీ లేదని దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం ఉంటుందని ప్రజలు గమనించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాకరకాయ చేదుగా ఉంటుందని తినట్లేదా, ఇంట్లోని కొన్ని పదార్థాలు కలిపి వండితే చేదు తగ్గి రుచి పెరుగుతుంది



హెల్త్ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):కాకరకాయ చేదు ఉంటుందందని చాలా మంది తినరు. కానీ, ఈ చేదు కూరగాయతో బోలెడు లాభాలు ఉంటాయి. వీటిని తినడం వల్ల షుగర్ ఉన్న వారి దగ్గర్నుంచీ చాలా సమస్యలకి చెక్ పెట్టొచ్చు. అందుకే, కాకరకాయని వారానికి ఓ సారైనా తినాలి. అయితే, కాకరకాయలో చేదుని తగ్గించేందుకు చాలా మంది వాటిని కట్ చేసి ఆరబెడుతుంటారు. దీని వల్ల చేదు తగ్గుతుంది. అయితే, అందరికీ అలా వీలవ్వదు. ఇష్టముండదు. అలాంటప్పుడు చేదుని ఎలా తగ్గించాలి.. ఏయే టిప్స్ ఫాలో అయితే, చేదు తగ్గుతుంది. కూర రుచి పెరుగుతుంది.

పీల్ చేయడం

అదే విధంగా, కాకరకాయని పీల్ చేయండి. అప్పుడు కాకరకాయలోని చేదు తగ్గుతుంది. కారణం కాకరకాయలోని పై చర్మమే ఎక్కువగా చేదు ఉంటుంది. దీనికోసం పీలర్ వాడొచ్చు. పీల్ చేయడం వల్ల కూడా కకాకరకాయలోని చేదు తగ్గుతుంది. అదే విధంగా, లోపలి గుజ్జు, గింజల్ని తీసేయండి.

కొబ్బరినీటిలో

అదే విధంగా, కొబ్బరినీటిని వాడడం వల్ల కూడా చేదు గుణం తగ్గుతుంది. ఇందుకోసం కొబ్బరినీటిలో 10 నుంచి 15 నిమిషాల పాటు కాకరకాయ ముక్కల్ని కొబ్బరినీటిలో ఉంచాలి. దీని వల్ల కూడా చేదు తగ్గుతుంది. తర్వాత కూర వండుకోవచ్చు.

ఉప్పు చల్లడం

అదే విధంగా కాకరకాయల్ని చిన్న ముక్కలుగా కట్ చేసి వాటిని శుభ్రంగా కడగాలి. తర్వాత వాటిపై కొద్దిగా ఉప్పు చల్లాలి. తర్వాత 10 నుంచి 15 నిమిషాలు ఉంచితే చేదు తగ్గుతుంది. దీనిని రాత్రుళ్లు కూడా ఫాలో అవ్వొచ్చు. దీని వల్ల ఉప్పులోని గుణం చేదుని తగ్గిస్తుంది.


ఉప్పు నీటిలో ఉడికించడం

కాకర కాయని చిన్నగా కట్ చేసి వీటిని చక్కగా క్లీన్ చేసి ఉప్పు నీటిలో ఉడికించండి. ఇలా చేస్తే కాకరకాయలోని చేదు తగ్గుతుంది. ఎండబెట్టాల్సిన అవసరం కూడా లేదు. అయితే, ఉప్పు మరీ ఎక్కువగా వేయకూడదు. కాసింత వేస్తే సరిపోతుంది. మళ్లీ వండుకున్నప్పుడు రుచి చూసి మాత్రమే ఉప్పు కలపాలని గుర్తుంచుకోండి. లేదంటే కూరలో ఉప్పు ఎక్కువయ్యే అవకాశం ఉంది.

నిమ్మరసం

అదే విధంగా, మనం కాకరకాయని వండేటప్పుడు కొద్దిగా పులుపుగా ఉండే నిమ్మరసం, వెనిగర్ వంటివి వేయండి. దీని వల్ల చేదు బ్యాలెన్స్ అవుతుంది. రుచి కూడా పెరుగుతుంది. ఇప్పుడు చెప్పేవన్నీ కూడా ఇంట్లో లభించే పదార్థాలే కాబట్టి, హ్యాపీగా వీటిని వాడి చేదులేని కాకరకాయ కూరని ఎంజాయ్ చేయొచ్చు.

# బిల్వ పత్రంలో ఔషధ గుణాలు, ఎలా ఉపయోగపడతాయి?



హెల్త్ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):బిల్వ పత్రం. ఇది పరమేశ్వరునికి ఎంతో ప్రీతికరం అని విశ్వాసం. ఈ బిల్వ పత్రంలో ఔషధ గుణాలున్నాయి. ఈ ఆకును మారేడు ఆకు అంటారు. దీనితో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్నాయి. అవేమిటో తెలుసుకుందాము.బిల్వ పత్రం అతిసార, మొలలు, చక్కెర వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది.మారేడులో విటమిన్లు ఎ, బి1, బి2, సి, ఖనిజాలు, కాల్షియం, పొటాషియం, ఇనుముతో కూడిన అనేక పోషకాలున్నాయి.బిల్వ పత్రంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటం వల్ల ఇది శరీరానికి తగినంత శక్తిని అందిస్తుంది. బిల్వ పత్రంలో పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల రక్తపోటుతో బాధపడేవారికి మేలు చేస్తుంది.మారేడు ఆకులలో ధమనులు గట్టిపడకుండా నిరోధించే గుణం వుంది. గుండె జబ్బులను నివారిస్తుంది.మారేడులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకలను బలోపేతం చేయడానికి, బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది.బిల్వలో వుండే ఇనుము రక్తంలో ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచుతుంది.మారేడుతో గుండె- కాలేయ వ్యాధులకు వ్యతిరేకంగా శక్తివంతంగా పనిచేస్తుంది. అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

# బరువు తగ్గడం కోసం ఏం తినాలో ఐడియా లేదా?



హెల్త్ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా చాలా మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు అయితే, బరువు తగ్గడం కోసం చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఆహారంలో మార్పులు చేసుకుంటే.. మరికొందరు జిమ్‌లు చుట్టూ తిరుగుతున్నారు. అయితే, చాలా మందిలో ఎక్కువ మార్పు కనిపించడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేకపోతున్నారు. ఇందుకు కొన్ని తప్పులు, పాటించే పద్దతుల్లో తేడాలు కారణం కావచ్చు. అధిక బరువు వల్ల శారీరక రూపం ప్రభావితం అవ్వడమే కాకుండా అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు రావచ్చు. బరువు తగ్గడం కోసం ప్రతి ఒక్కరూ కఠినమైన వ్యాయామాలు చేయకపోయినా సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా అధిక బరువును నియంత్రించుకోవచ్చు. డైటీషియన్ నిపుణుల ప్రకారం ఎఫెక్టివ్ డైట్ ప్లాన్ ఒకటి ఉంది. ఈ డైట్ ప్లాన్ ఫాలో అయితే బరువు తగ్గించుకోవచ్చంటున్నారు. ఆ ప్లాన్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.

నిద్రలేవగానే చేయాల్సిన పనులు

ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మ, ఉసిరి లేదా జీలకర్ర కలిపి తాగడం మంచిది. లేదంటే కనీసం ఒక అరలీటర్ గోరువెచ్చని నీరు తాగాలి. ఆ తర్వాత ఐదు నానబెట్టిన బాదం పప్పుల్ని తినండి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. ఆ తర్వాత తేలికపాటి వ్యాయామం, యోగా లేదా 30 నుంచి 45 నిమిషాల పాటు నడవండి. వాకింగ్ వెయిట్ లాస్‌కి మంచి ఆప్షన్ అంటారు నిపుణులు.

బ్రేక్‌ఫాస్ట్

అల్పాహారం లేదా బ్రేక్‌ఫాస్ట్‌లో తక్కువ కొవ్వు, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని భాగం చేసుకోండి. ఇందులో ఓట్స్, వెజిటబుల్ సలాడ్, స్ప్రౌట్స్ సలాడ్(మొలకెత్తిన గింజలతో సలాడ్), స్టీమ్ ఇడ్లీ, ఉప్మా లేదా గంజి ఉండవచ్చు. ఈ అల్పాహారం తినడం వల్ల చాలా సేపు పొట్ట నిండుగా ఉంటుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. అంతేకాకుండా వీటిని తినడం వల్ల శరీరానికి కావాల్సినంత శక్తి కూడా లభిస్తుంది. కావాలంటే.. ఆపిల్, బొప్పాయి, నారింజ లేదా పియర్ వంటి తాజా సీజనల్ పండ్లను బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవచ్చు.

మధ్యాహ్న భోజనం

భోజనానికి ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగండి. ఆ తర్వాత దోసకాయ, క్యారెట్, ముల్లంగితో కూడిన సలాడ్ ఒక గిన్నె తినండి. ఓ అరగంట తర్వాత ప్రధాన భోజనంలో 100 గ్రాముల బ్రౌన్ రైస్, పప్పులు, ఆకుపచ్చ కూరగాయలు (బంగాళదుంపలు లేకుండా), కొవ్వు రహిత పెరుగు ఉండేలా చూసుకోండి. మీరు నాన్ వెజ్ తింటే, వారానికి రెండుసార్లు 100 గ్రాముల గ్రిల్డ్ చికెన్ లేదా ఫిష్ తినండి. గుడ్డులోని తెల్లసొన కూడా బెస్ట్ ఆప్షన్.

సాయంత్రం

సాయంత్రం పూట నిమ్మకాయ, తేనె కలిపిన గ్రీన్ టీని త్రాగాలి. గ్రీన్ టీతో పాటు కాల్చిన పప్పు, మఖానా లేదా ఉడికించిన మొక్కజొన్న తినండి. గ్రీన్‌టీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇందులోని కెటాచిన్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. సాయంత్రం గ్రీన్ టీ తాగితే ఫ్యాట్ బర్నింగ్ ప్రాసెస్ స్పీడ్ అవుతుంది. ఇక, సాయంత్రం పూట కూడా కొన్ని వ్యాయామాల్ని భాగం చేసుకోండి. వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి వ్యాయామాలు చేయవచ్చు.

రాత్రి భోజనం

రాత్రి 7:30 గంటల ప్రాంతంలో రాత్రి భోజనం తేలికగా ఉండేలా ప్లాన్ చేసుకోండి. రాత్రి ఎనిమిది గంటలకు ముందు తినడం చాలా మంచిది. ఇందులో మిల్లెట్స్ పిండితో చేసిన రోటీ, మిక్స్‌డ్ వెజిటబుల్ సూప్, గంజి, ఖిచ్డీ లేదా క్వినోవా ఉప్మా తినవచ్చు. అన్నం తినకపోవడమే మేలు. ఇక, నిద్రపోయేముందు క్రీమ్ లేకుండా గోరు వెచ్చని పాలు తాగండి. కావాలంటే పసుపు కలుపుకుని తాగవచ్చు. పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. శరీరంలోని వాపును కంట్రోల్ చేస్తుంది.

అదనపు చిట్కాలు

- రోజంతా కనీసం మూడు నుంచి నాలుగు లీటర్ల నీరు తాగండి.
-జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు, ప్రాసెస్ ఫుడ్స్, స్పైసీ ఫుడ్స్‌కి దూరంగా ఉండండి.
- రోజంతా ఎక్కువ మోతాదులో తినకండి. తక్కువ మోతాదులో స్వల్పంగా తినండి.
- ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం ధ్యానం, ప్రాణాయామం వంటి వ్యాయామాలు చేయండి.- రోజూ రెగ్యులర్‌గా వాకింగ్ చేయండి. రోజు రోజుకి నడక వేగం పెంచేలా ప్లాన్ చేసుకోండి.
- రోజూ 7 నుంచి 8 గంటలు కనీసం నిద్రపోవాలని గుర్తించుకోండి.

క్రాంతి KR TV
సోమవారం 10 ఫిబ్రవరి 2025
క్రీడలు
epaper.krtvnews.com

# హిట్‌మ్యాన్ ఆగయా.. 76 బంతుల్లోనే సెంచరీ.. ఇది కదా రోహిత్ అసలు ఆట..!



స్పోర్ట్స్ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి వచ్చాడు. గత కొన్ని నెలలుగా పరుగులు చేసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డ హిట్‌మ్యాన్.. ఇంగ్లాండ్‌తో రెండో వన్డేలో సెంచరీతో గదం తొక్కాడు. మెరుపు బ్యాటింగ్‌తో ఇంగ్లాండ్ బౌలర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాడు. మునుపటి రోహిత్‌ను గుర్తు చేస్తూ.. సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలోనే 76 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు.

విరాట్ కోహ్లీ తుది జట్టులోకి రావడంతో యశస్వి జైశ్వాల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. దీంతో రోహిత్‌తో పాటు గిల్ ఓపెనర్‌గా వచ్చాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. భారత్ ముందు 305 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. దీంతో వచ్చీ రాగానే భారత ఓపెనర్లు ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా రోహిత్ శర్మ సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలోనే వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. క్రిస్ గేల్ (331 సిక్సులు) అధిగమించాడు. రోహిత్ కంటే ముందు ఉన్ ఏకైక బ్యాటర్ షాహిద్ అఫ్రిదీ. అతడు వన్డే క్రికెట్‌లో 351 సిక్సులు కొట్టాడు. ఇక ఆది నుంచి ఎటాకింగ్ గేమ్ ఆడిన రోహిత్.. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించాడు. ఈ క్రమంలోనే 76 బంతుల్లోనే మూడంకెల మార్కును అందుకున్నాడు. రోహిత్ శర్మ కెరీర్‌లో ఇది రెండో వేగవంతమైన వన్డే సెంచరీ కావడం గమనార్హం. 2023లో అఫ్ఘానిస్థాన్‌తో మ్యాచ్‌లో అతడు 63 బంతుల్లోనే సెంచరీ చేశాడు.

ఈ సెంచరీ ద్వారా రోహిత్ శర్మ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. ఇక ప్రస్తుతం ఉన్న యాక్టివ్ ప్లేయర్లలో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (81), జో రూట్ (52) ఉన్నారు. తాజా సెంచరీతో రోహిత్ స్టీవ్ స్మిత్ (48)ను అధిగమించాడు.

వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సెంచరీలు చేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. విరాట్ కోహ్లీ (50), సచిన్ టెండూల్కర్ (49) అతడి కంటే ముందు ఉన్నారు.

# ఇదేం స్టేడియం, ఇవేం లైట్లు.. రచిన్ రవీంద్ర గాయం వేళ పాక్‌పై నెటిజన్ల విమర్శలు..!



స్పోర్ట్స్ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు జరుగుతున్న ట్రై సిరీస్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్రకు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ.. రచిన్ రవీంద్ర గాయపడ్డాడు. బంతి వచ్చి నేరుగా అతడి నుదుటి భాగంలో తగిలింది. దీంతో చర్మం పగిలి.. తీవ్ర రక్తస్రావమైంది. ఇది గమనించిన వైద్య సిబ్బంది.. హుటాహుటిన గ్రౌండ్‌లోకి వచ్చారు. రక్తం కారుతున్న చోట టవల్ అడ్డు పెట్టి.. ఆసుపత్రికి తరలించారు.

అసలేం జరిగిందంటే..

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ పాక్ ముందు 331 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్.. బ్యాటర్లు రాణించకపోవడంతో 78 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే పాకిస్థాన్ బ్యాటింగ్ చేస్తుండగా.. ఇన్నింగ్స్ 37వ ఓవర్‌ను బ్రాస్‌వెల్ వేశాడు. ఆ బంతిని పాకిస్థాన్ బ్యాటర్ కుష్‌దిల్ షా. స్వీప్ షాటా ఆడాడు. బంతి గాల్లోకి లేవడంతో క్యాచ్ అందుకునేందుకు రచిన్ ప్రయత్నించాడు. కానీ ఫ్లడ్ లైట్ల వెలుగులోకి అతడు బంతిని సరిగా అంచనా వేయలేకపోయాడు. ఫలితంగా బంతి వేగంగా వచ్చి.. రచిన్ నదుటిని బలంగా తాకింది.

బంతి తగిలిన తీవ్రతకు రచిన్ నుదిటిపై చర్మం పగిలి.. రక్తం కారింది. రక్తస్రావం తీవ్రంగా ఉండడంతో ఫిజియోలు అతడిని మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. అతడి కోసం తొలుత స్ట్రేచర్ తీసుకొచ్చారు. కానీ టవల్ అడ్డం పెట్టుకుని.. రచిన్ నడుస్తూ వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియో చూసిన నెటిజన్లు రచిన్ గాయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతడు త్వరగా కోలుకోవాలని కామెంట్ చేస్తున్నారు.

పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై విమర్శలు..

కాగా ఈ మ్యాచ్ లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగింది. అయితే ఫ్లడ్ లైట్లు సరిగా లేకపోవడం వల్లే రచిన్ గాయపడ్డాడని.. ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. చురుగ్గా ఉండే.. రచిన్ ఈ తరహాలో గాయపడటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

ఇలాంటి స్టేడియాన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఎలా అనుమతి ఇచ్చారని.. ఐసీసీని ప్రశ్నిస్తున్నారు. మరికొందరేమో.. ఇలాంటి స్టేడియాల్లో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించడం కంటే.. దుబాయ్‌కు తరలించడమే ఉత్తమమని కామెంట్లు చేస్తున్నారు. అందుకే భారత జట్టు.. పాకిస్థాన్‌లో పర్యటించట్లేదని మరొక యూజర్ కామెంట్ చేశాడు.

# MI ఫ్రాంఛైజీ లక్కీ బౌలర్.. ఓ మై బౌల్ట్!

స్పోర్ట్స్ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో తన బౌలింగ్‌తో ఏకంగా ఎంఐ కేప్‌టౌన్‌కి తొలిసారి టైటిల్ దక్కేలా చేసిన ట్రెంట్ బౌల్ట్ పేరు ఇప్పుడు నెట్టింట మోత మోగిపోతోంది. కేవలం బౌలింగ్ కాకుండా తన లక్‌తో కూడా కప్ అందించడంటూ నెటిజన్లు అంటున్నారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజ్ తరపున ఆడిన అన్ని దేశాల్లో కూడా బౌల్ట్ టైటిల్ విన్నర్‌గా నిలవడమే అందుకు కారణం.

న్యూజిలాండ్ పేస్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు



గుడ్ బై చెప్పిన తర్వాత లీగ్ మ్యాచ్‌ల వైపు మొగ్గు చూపాడు. ప్రపంచంలో పొట్టి ఫార్మాట్ క్రికెట్ ఏ మూలన జరుగుతున్నా అక్కడికి వెళ్లి తన బౌలింగ్ రుచి చూపించి వస్తున్నాడు. తాజాగా సౌతాఫ్రికా టీ20 లీగ్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సన్‌రైజర్స్‌కు బోల్తా కొట్టించి ఎంఐ కేప్‌టౌన్‌కి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు.


ముంబయి కేప్ టౌన్-సన్‌రైజర్స్ ఈస్ట్రన్ కేప్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎంఐ కేప్ టౌన్ ఘన విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్‌టౌన్ 20 ఓవర్లలో 181 పరుగులు చేసింది. 182 పరుగులతో బరిలోకి దిగిన డిఫెండింగ్ ఛాంపియన్ సన్‌రైజర్స్‌ను కేవలం 105 పరుగులకే ఆలౌట్ చేశారు. ట్రెంట్ బౌల్ట్ నాలుగు ఓవర్లు వేసి కేవలం 9 పరుగులు మాత్రమే ఇచ్చి జోర్డాన్ హెర్మాన్, ట్రిస్టన్ స్టబ్స్ కీలక వికెట్లు పడగొట్టాడు. ట్రెంట్ బౌల్ట్ ఇప్పటివరకు ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీ తరపున నాలుగు దేశాల్లో ఆడగా నాలుగింటిలోనూ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. 2020 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్ గెలిచిన జట్టులో, 2023 ఎంఎల్‌సీ లీగ్‌లో ఎంఐ న్యూయార్క్ జట్టు, 2024లో ఐఎల్ టీ20లో ఎంఐ ఎమిరేట్స్, ఎస్ఏ20 2025లో ఎంఐ కేప్ టౌన్ తరపున ఆడి నాలుగింటిలోనూ టైటిల్ విజేతగా నిలిచాడు.

KR TV క్రాంతి
సోమవారం 10 ఫిబ్రవరి 2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## హయ్యెస్ట్ పెయిడ్ విలన్‌గా స్టార్ హీరోయిన్..



మూవీ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుతం హీరోలతో పాటు విలన్లకు కూడా భారీ డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా పాన్ ఇండియా కాన్సెప్ట్ ఊపందుకున్న తర్వాత స్టార్స్ యాక్టర్స్ విలన్లుగా నటించడంతో వారికి విపరీతమైన క్రేజ్ ఏర్పడటంతో పాటు భారీ రెమ్యునరేషన్ ఇచ్చుకోవాల్సి వస్తుంది. కల్కి, జవాన్. యానిమల్ సినిమాల్లో కమల్ హాసన్, విజయ్ సేతుపతి, బాబీ డియోల్ వంటి స్టార్ యాక్టర్స్ నటించి భారీ రెమ్యునరేషన్ కొల్లగొట్టారు. అయితే తాజాగా ఓ హీరోయిన్ కాదు స్టార్ హీరోయిన్ ఇప్పుడు విలన్ గా నటించి అందరికంటే ఎక్కువ రెమ్యునరేషన్ కొల్లగొట్టి సరికొత్త రికార్డ్ సృష్టించనుంది.

ప్రస్తుతం ఆ హీరోయిన్ కెరీర్‌కు పెద్ద డోకా ఎం లేదు. స్టార్ హీరోలతో సినిమాలలో నటిస్తూ మరోవైపు ఓటీటీలలోను యాక్షన్ వెబ్ సిరీస్‌లతో దూసుకుపోతుంది. ఆ స్టార్ హీరోయిన్ విలన్‌గా మారిందంటే.. ఎవరో వయస్సు మీదపడినా నటి అనుకుంటే పెద్ద పొరపాటే. ఆమె ఎవరో విదేశీ నటి కాదు. ఆమె ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకుంటుంది కూడా విదేశీ సినిమాకు కాదు. తెలుగు సినిమాకే. ఎవరని షాక్ అవుతున్నారా? ఆ స్టార్ హీరోయిన్ ఎవరో కాదు. ప్రియాంక చోప్రా. దర్శకుడు రాజమౌళి.. మహేష్ బాబుతో తెరకెక్కిస్తున్న 'SSMB 29' సినిమాలో ఆమె విలన్ గా నటిస్తుందట. దీనికోసం ఆమె అక్షరాల రూ. 30 కోట్ల రెమ్యునరేషన్ అందుకోనుందట. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమాలో ఒక విలన్ కు ఇంతా పారితోషకం ఇవ్వలేదు. అంత ఎందుకు ఇప్పటి వరకు ఇంత రెమ్యునరేషన్ ని చాలా మంది స్టార్ హీరోలు కూడా అందుకోకపోవడం గమనార్హం.

## చైతూ నటనపై నాగ్ స్పందన




మూవీ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): నాగ చైతన్య నటనపై అనేక విమర్శలు ఉన్నాయి. దీనిని నాగ చైతన్య కూడా అంగీకరించాడు. యాక్టింగ్ అనేది ఒక లెర్నింగ్ ప్రాసెస్.. ఇంప్రూ అవుతోంది అని చెప్పుకొచ్చాడు. ఈ నేపథ్యంలోనే ఆయన 'తండేల్' సినిమా రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కేవలం బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కావడం మాత్రమే కాకుండా.. చైతన్య పర్ఫామెన్స్ కు కూడా మంచి పేరు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే చైతన్య తండ్రి, నటుడు నాగార్జున ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు

తండేల్ సక్సెస్ కావడంతో నాగార్జున పోస్టు చేస్తూ.. "డియర్ చైతన్య.. నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశా. 'తండేల్'.. సినిమా మాత్రమే కాదు నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం. అక్కినేని అభిమానుల్లారా.. మీరంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారు. మీ ప్రేమ, సపోర్ట్‌కు ధన్యవాదాలు. సాయి పల్లవి కంగ్రాట్స్. దేవిశ్రీ ప్రసాద్.. నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, తండేల్ టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్ గారు, బన్నీ వాసుకు బిగ్ థాంక్స్" అని రాసుకొచ్చారు.

## అతను మన మనిషి కాదు.. బాలకృష్ణ మనిషి అన్నారు..

మూవీ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): విశ్వక్‌సేన్ సినిమా వేడుకకు వెళు



తున్నారా?' అని కొందరు నన్ను అడిగితే ఎందుకు వెళ్లకూడదు అని ప్రశ్నించా. 'అతడు మన మనిషి కాదు బాలకృష్ణ మనిషి . అప్పుడప్పుడు తారక్ అంటుంటాడు' అని అన్నారు. వేరే వారిపై అభిమానం ఉండకూడదా? ప్రేమ ఉండకూడదా? అని అడిగా" అని చిరంజీవి అన్నారు. విశ్వక్‌సేన్ హీరోగా రామ్ నారాయణ దర్శకత్వం వహించిన చిత్రం లైలా'. సాహు గారపాటి నిర్మాత. ఈ నెల 14న విడుదల కానుందీ సినిమా.

ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవి మాట్లాడుతూ "మా అబ్బాయి రామ్‌చరణ్‌కు సూర్య అంటే ఇష్టం. అందుకని నేను వాడి సినిమా ఫంక్షన్స్‌కు వెళ్లకూడదా? కలిసి భోజనం చేయకూడదా? ఇటీవల ఆ కాంపౌండ్.. ఈ కాంపౌండ్ అంటూ ప్రెస్‌మీట్‌లో ఎదురైన ప్రశ్నకు.. 'మా ఇంటికి కాంపౌండ్ ఉందిగానీ ఫిల్మ్ ఇండస్ట్రీకి లేదు' అని విశ్వక్ చక్కగా సమాధానం ఇచ్చాడు. నెల్లూరులో మా కజిన్స్ ఎన్టీఆర్, ఏయన్నార్‌ల గురించి మాటలు అనుకుంటూ కొట్టుకునేవారు. హీరోలు మేమంతా బాగానే ఉంటాం. అభిమానులే కొట్టుకుంటారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చాక హీరోల మధ్య స్నేహం ఉండాలని కోరుకున్నా. నేను, నాగార్జున, వెంకటేశ్, బాలకృష్ణ కలిసి కట్టుగా ఉంటాం. ఒకరి ఈవెంట్స్‌కు మరొకరం వెళ్తుంటాం. తరచూ కలుసుకుంటూ ఉంటాం. విశ్వక్.. మన ఇండస్ట్రీలో ఒకడు, మన కుటుంబ సభ్యుడు అని అనుకోవాలి. మా ఇంటి హీరోలంతా కలిసి మెలిసి ఉంటారు. అంతమాత్రాన మా ఇమేజ్‌లు ఏమైనా తక్కువా? ఇప్పుడు ప్రదర్శితమైన ప్రత్యేక వీడియోలో పవన్ కల్యాణ్ పేరు వినిపించగానే మీరంతా కేరింతలు కొట్టారు. అందుకు నేను గర్వపడుతున్నా. 'పుష్ప 2' చిత్రం పెద్ద హిట్ అయింది. దానికి గర్విస్తున్నా. ఇండస్ట్రీలో ఏదైనా సినిమా విజయవంతంగా ఆడిదంటే ప్రతి ఒక్కరూ హర్షించాలి. ఎందుకంటే ఒక్క సినిమా వెనుక ఎంతో మంది కష్టం ఉంటుంది. నిర్మాతలకు లాభం వస్తే మళ్లీ సినిమాలు తీయడానికే ఆ డబ్బు పెడుతుంటారు" అని అన్నారు.

## రాజమండ్రిలో రామ్ పోతినేని క్రేజే వేరు..

మూవీ న్యూస్,09 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్) : ఉస్తాద్ రామ్ పోతినేని అందరివాడు. అటు ఇండస్ట్రీలోనూ, ఇటు ప్రేక్షకులలోనూ అజాత శత్రువుగా ముందుకు వెళ్తున్నారు. ఆయన మీద అభిమానం చూపించే ప్రేక్షకులు అన్ని ప్రాంతాలలోనూ ఉన్నారు. అందుకు ఇవాళ రాజమండ్రిలో చోటు చేసుకున్న దృశ్యం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.




రాజమండ్రిలో రామ్ పోతినేనికి అభిమానులు ఘన స్వాగతం పలికారు. గోదావరి జిల్లాలలో సంప్రదాయం ప్రతిబింబించేలా అరటి పళ్ళతో చేసిన భారీ దండతో వెల్కమ్ చెప్పారు. RAPO22 లేటెస్ట్ షెడ్యూల్ కోసం రాజమండ్రి వెళ్తే... ఆయనను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఇప్పటివరకు ఏ హీరోకి ఇటువంటి ఘన స్వాగతం రాజమండ్రిలో దక్కలేదు. అరటిపళ్ల దండ అందుకున్న మొదటి హీరో రామ్ .మహేష్ బాబు పి దర్శకత్వంలో రామ్ ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ పతాకం మీద నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ ప్రొడ్యూస్ చేస్తున్న చిత్రమిది. లేటెస్ట్ షెడ్యూల్ సోమవారం రాజమండ్రిలో ప్రారంభం అవుతుంది. దీనికోసం సుమారు 15 ఏళ్ల తర్వాత గోదావరి జిల్లాలలో అడుగుపెట్టారు రామ్. ఇంతకుముందు 'రామ రామ కృష్ణ కృష్ణ' సినిమా చిత్రీకరణ గోదావరి జిల్లాలలో చేశారు. అప్పటికి ఇప్పటికీ గోదావరి ప్రజలలో రామ్ మీద అభిమానం బాగా పెరిగింది. ఈ సినిమాలో రామ్ పోతినేని జంటగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com